తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
19 జూలై 2025
పేజీలు : 08



Follow :






# వేతన వెతలు



### కుటుంబ పోషణ భారంగా మారింది

ఉపాధి హామీ పథకంలో గత కొన్ని సంవత్సరాలుగా పని చేస్తున్న తనకు వేతనాలు సకాలంలో అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది.ప్రభుత్వం ఆలోచించి వెంటనే తమ వేతనాలు విడుదల చేయాలి.

- శేఖర్ టెక్నికల్ అసిస్టెంట్



### పండుగలను సంతోషంగా జరుపుకోవాలని పరిస్థితి

ఉపాధిహామీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా అన్ని రకాల విధులు నిర్వహిస్తున్న తమకు ప్రభుత్వము వెంటనే వేతనాలు విడుదల చేయాలి.వేతనాలు లేకపోవడంతో సకాలంలో ఇంట్లో పండుగలు కూడా జరుపుకోలేని పరిస్థితులతో గడుపుతున్నాం.

- అంజిలయ్య ఫీల్డ్ అసిస్టెంట్

## జీతాలు రాక ఇబ్బందులు పడుతున్న ఉపాధి హామీ సిబ్బంది

### కడ అధికారి వెంకట్ రెడ్డి, ఎంపీడీవో వెంకన్ గౌడ్‌కు మొరపెట్టుకున్న ఉపాధి హామీ సిబ్బంది

**బొంరాస్ పేట, జూలై 18 (జనం సాక్షి):** మహాత్మ జాతీయ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆయా కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధి హామీ సిబ్బందికి వేతనాలు సకాలంలో రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని శుక్రవారం కొడంగల్ పట్టణంలోని కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,బొంరాస్ పేట మండల కేంద్రంలోని ఎంపీడీవో వెంకన్ గౌడ్‌కు వినతి పత్రం అందజేసి మొరపెట్టు కున్నారు.మండల వ్యాప్తంగా టెక్నికల్ అసిస్టెంట్లు నలుగురు, ఫీల్డ్ అసిస్టెంట్లు 16 మంది, కంప్యూటర్ ఆపరేటర్లు ఇద్దరు, ఈసీ ఒక్కరూ విధులు నిర్వహిస్తు న్నారు. ప్రస్తుతం ఏపీఓ పోస్టు ఖాళీగా ఉంది. ఈసీ ఏపీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.మొత్తం నాలుగు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి వేతనా లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మనోవేదనతో వాపోయారు.

## తాండూరులో గంజాయి
# అక్రమ రవాణా



- ముగ్గురు బిహారీల అరెస్టు, 500 గ్రాముల గంజాయి స్వాధీనం
- అక్రమ గంజాయి సేవనం, విక్రయం చట్టవిరుద్ధం: ఆబ్కారీ అధికారి కే. శ్రీనివాస్

**తాండూరు, జులై 18 (జనంసాక్షి):** అక్రమంగా గంజాయి సేవించడం, విక్రయించడం, స్వాధీనం చేసుకోవడం చట్టవిరుద్ధమని మద్య నిషేధ మరియు ఆబ్కారీ అధికారి కే. శ్రీనివాస్ తెలిపారు. జిల్లా ఆబ్కారీ అధికారి కే. విజయభాస్కర్ ఆదేశాల మేరకు, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం తాండూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఒక గంజాయి కేసు నమోదైంది. ముగ్గురు వ్యక్తులు గంజాయి రవాణా, అమ్మకాలు చేస్తున్నారనే సమాచారంతో తాండూరు ఆబ్కారీ బృందం జనతా స్టోన్ ఫ్యాక్టరీ, కెటిసి స్టోన్ ఇండస్ట్రీ పరిసరాల్లో దాడులు నిర్వహించి, బిహార్‌కు చెందిన ముగ్గురు వ్యక్తుల వద్ద 500 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుంది. నిందితులు ముక్తార్ ఆలం (31), నిజాం (55), సద్దాం (28) బిహార్ నుంచి వచ్చి తాండూరులో నీలి క్రషింగ్ యూనిట్లలో కూలీలుగా పనిచేస్తున్నారు. వారు బిహార్ నుంచి గంజాయిని తెచ్చి తాండూరులో విక్రయిస్తున్నట్లు తెలిసింది. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మాదక ద్రవ్యాల సమాచారం ఉంటే 87126 58754 (కె. శ్రీనివాస్, సిఐ), 95532 15215 (నిజాముద్దీన్, ఎస్ఐ), 86394 55028 (రవికుమార్, ఎస్ఐ) నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## ఎంఈ, ఎంటెక్ రీవాల్యుయేషన్ పరీక్షా ఫలితాల విడుదల

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల రీవాల్యుయేషన్ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల ఎంఈ, ఎంటెక్ కోర్సుల మొదటి సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశామన్నారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## శేరిలింగంపల్లిలో
# కుంభవృష్టి



### నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు

**శేరిలింగంపల్లి, జూలై 18 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో శుక్రవారం సాయంత్రం భారీ స్థాయిలో కుంభవృష్టి వర్షం కురిసింది. దాదాపు రెండున్నర గంటల పాటు ఆకాశానికి చిల్లు పడినట్లు భారీ వర్షం ఏకధాటిగా కురవడంతో క్షణాల్లో రోడ్లు పూర్తిగా జలమయం కాగా లోతట్టు ప్రాంతాలు పూర్తిగా వర్షపు నీటితో నిండి చెరువులను కుంటలను తలపించాయి. గతంలో ఎప్పుడూ లేనివిధంగా కొండాపూర్ ఫ్లైఓవర్ సైతం వరదతో నిండిపోయిందంటే పరిస్థితి ఎంత దయనీయంగా మారిందో ఊహించవచ్చు. రెండున్నర గంటల వ్యవధిలో దాదాపు 8 నుంచి 10 సెంటీమీటర్ల వర్షం శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని తడిపి ముద్ద చేయడంతో మాదాపూర్ ఐటి కారిడార్ పరిధిలోని సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఇళ్లకు బయలుదేరే సమయంలో గంటల తరబడి ప్రత్యక్ష ట్రాఫిక్ నరకాన్ని చవిచూశారు. నియోజకవర్గ పరిధి గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్, హాఫీజ్పేట్, చందానగర్, మియాపూర్, ఆర్సి పురం పరిధి కొన్ని ప్రాంతాలు భారీ వర్షం తాకిడికి చిగురుటాకులా వణికిపోయాయి. ఓపెన్ నాళాలు, వాగులు వంకలు పొంగిపొర్లడంతో ఎక్కడ మ్యాన్ హెూల్స్, ఎక్కడ ఓపెన్ డ్రైన్స్, ఎక్కడ రోడ్డు ఉందో అర్థం కాక ఎటు చూసినా వర్షపు నీరు నిండిపోయి అడుగు తీసి అడుగు వేయడానికి ప్రయాణికులు, పాదచారులు అష్ట కష్టాలు పడ్డారు. కాగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు, జిహెచ్ఎంసి అధికారులు, సిబ్బంది జోరువానలోను రోడ్ల మీదికి వచ్చి ట్రాఫిక్ ను నియంత్రించేందుకు ఒకింత తెగువనే చూపించారని చెప్పవచ్చు. కొద్దిపాటి వర్షానికే ట్రాఫిక్ పద్మ వ్యూహంలో చిక్కిపోయే బాటసారి శేరిలింగంపల్లిలో కురిసిన భారీ వర్షానికి ఓ దశలో ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకున్నారంటే అది అతిశయోక్తి కాదు. చాలా ప్రాంతాలలో ట్రాఫిక్, బల్దియా సిబ్బంది అర్ధరాత్రి వరకు రోడ్లమీదనే తిష్ట వేసి రాకపోకలను నియంత్రిస్తూ పలువురిచే ప్రశంసలు అందుకోవడం గమనార్హం!

## ప్రభుత్వ ప్రధాన సలహాదారుని కలిసిన విద్యార్థి నాయకులు



**కూకట్ పల్లి, జూలై 18(జనంసాక్షి):** జేయన్టీయూహెచ్ జేఏసీ చైర్మన్ డాక్టర్ బొట్ల బిక్షపతి ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిశారు. యూనివర్సిటీపై అనవసర ప్రచారాన్ని ఆపేందుకు, ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. వేం నరేందర్ రెడ్డి సమస్యలపై సానుకూలంగా స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు బల్గర్ సందీప్, దాస్యం విక్రాంత్, ఆదిమల్ల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై మూడో వారంలో ఓయూ 84వ స్నాతకోత్సవం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవాన్ని వచ్చే నెల మూడో వారంలో నిర్వహించనున్నారు. పట్టాలు, పతకాలు స్వీకరించదలిచిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటన విడుదల చేశారు. 2022-23, 2023-24 విద్యాసంవత్సరాలలో అన్ని డిప్లొమా, యూజీ, పీజీ, ఎంఫిల్ తదితర కోర్సులు పూర్తి చేసి బంగారు పతకాలు పొందినవారు (దూరవిద్యా విధానంతో సహా) స్నాతకోత్సవంలో తమ పట్టాలు, పతకాలు తీసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని శశికాంత్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏడాది ఆగస్టు 6వ తేదీ వరకు పీహెచ్‌డీ పట్టాలు పొందినవారు సైతం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలోకి ప్రవేశించి సంబంధిత రుసుము చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. అన్ని పీహెచ్‌డీ పట్టాలు, పీజీ, ఎంఫిల్, పీహెచ్డీ కోర్సులకు సంబంధించిన బంగారు పతకాలన్నింటినీ స్నాతకోత్సవంలో ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. యూజీ బంగారు పతకాలను స్నాతకోత్సవం అనంతరం సంబంధిత కళాశాలల నుంచి పొందవచ్చన్నారు. శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించినట్లు తెలిపారు. స్నాతకోత్సవంలో పట్టాలు స్వీకరించదలిచిన వారు వచ్చే నెల 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 12వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం

- మందుముల పరమేశ్వర్‌రెడ్డి

**ఉప్పల్ జూలై 18 (జనంసాక్షి):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి గారు అర్హులందరికీ కూడా సీఎంఆర్ఎఫ్ కింద మెడికల్ బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం పరమేశ్వర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిలుక శైలజ రూ,60 వేలు,శివరాత్రి నరేష్ రూ,47 వేలు,పూజల ప్రతాప్ రూ,60 వేలు,ముదిగొండ,సుభద్ర రూ,60 వేలు,కే వెంకటేష్ రూ,55 వేలు,ఎం వి ముత్తు రూ,60 వేలు,పింకీ దేవి రూ,39 వేలు,తిరుపతి రాధిక రూ, 36 వేలు,కే అప్పారావు రూ,60 వేలు ,చొప్పున మంజూరైన చెక్కులను పరమేశ్వర్‌రెడ్డి లబ్ధిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు జి విజయకుమార్ ,ఈగ ఆంజనేయులు ముదిరాజ్, కొంపల్లి బాలరాజ్, ఆకిటి ఆగం రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, విట్టల్ నాయక్, లూకాస్, గరిక సుధాకర్, మహేష్ యాదవ్,లింగం, రాజన్న,బోడిగా మల్లేష్, ప్రశాంత్, మోహన్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



## పోచమ్మ గుడి నిర్మాణానికి భారీ విరాళం



**కేశంపేట, జూలై 18 (జనంసాక్షి) :** మండల పరిధిలోని లింగంధన గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ గుడి నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్మ రాంరెడ్డి ఒక లక్ష రెండు వేల 116 రూపాయల భారీ విరాళాన్ని గ్రామ స్తులకు అందజేశారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ... నూతన పోచమ్మ ఆలయ నిర్మాణంలో తాను భాగస్వామిని అవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి గుమ్మడయ్య , నాగిళ్ల చిన్న రామస్వా మి , ఎన్. పెద్ద కృష్ణయ్య, ఎన్. జంగయ్య, ఎన్. కృష్ణ, ఎన్. కృష్ణ, య న్. సురేందర్, ఎన్. భాస్కర్, ఎన్. బాలస్వామి, ఎన్ ఇస్తారి, , ఎన్. నరసి ంహ , ఎన్ చెన్నయ్య , ఎన్. శ్రీశైలం, పంది శ్రీని వాసరెడ్డి, పంది సత్యనారా యణ రెడ్డి , నాగిళ్ల విష్ణు , నెల్లికంటి అంజయ్య , ఎన్. ఇస్తారి పాల్గొన్నారు.

## మెమో దొరికితే తెలుపగలరు



**దోమ, జులై 18 (జనంసాక్షి):** దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రా మ పంచాయతీకి చెందిన ఈడిగి అశోక్ గౌడ్ పని నిమిత్తం వయా దోమ మీదుగా పరిగికి బస్సులో వెళుతుండగా మార్గ మధ్యలో నాయొక్క కవర్ తో పాటుగా ఎస్ఎస్‌సీ మెమో పడి పోవడం జరిగింది. ఎవరికైనా పైన తెలిపిన మెమో దొరికినట్లయితే దయచేసి 7995512 200 ఫోన్ నం ను సంప్రదించగలరని మనవి.

# జీరో బిల్లుతో క్రిమి సంహారక మందుల విక్రయం

- ప్రశ్నించిన రైతులపై శ్రీనివాసాస్ నాగలి సీడ్స్ ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకుల దురుసు ప్రవర్తన
- రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన బాధిత రైతులు



**కేశంపేట్ , జులై 18 (జనంసాక్షి) :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు జీరో బిల్లుతో రైతులకు అధిక ధరలకు క్రిమిసంహారక మందులను విక్రయిస్తుండడంతో రైతులు నిరసన చేపట్టారు. మండల కేంద్రంలోని శ్రీనివాసాస్ నాగలి సీడ్స్ ఫర్టిలైజర్ దుకాణం లో గ్రామానికి చెందిన రైతులు చిర్ర యాదయ్య, కడియాల అంజయ్య గ్రోమోర్ నానో అనే క్రిమిసంహారక మందును కొనుగోలు చేశారు. మరో రైతు పక్కనే ఉన్న మరో ఫర్టిలైజర్ షాపులో అదే మందును తక్కువ రేటుకు కొనుగోలు చేశాడు. ఒకే రకమైన మందును రెండు షాపుల్లో వేరువేరు ధరలకు విక్రయించడంతో సదరు రైతులు అయోమయంలో పడ్డారు. ధరల్లో చాలా వ్యత్యాసం ఉందని, అధిక ధరలకు విక్రయించడం ఏమిటని రైతులు శ్రీనివాసాస్ నాగలి నిర్వాహకున్ని ప్రశ్నించారు. నిర్వాహకులు సరైన సమాధానం ఇవ్వకుండా రైతులపై దురుసుగా ప్రవర్తించారు. ఆగ్రహించిన రైతులు షాప్ ఎదురుగా ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్ షాప్ పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మామూళ్లకు అలవాటుపడ్డ సంబంధిత అధికారులు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేయడం లేదని ఆరోపించారు. విషయాన్ని తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి శిరీష ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు చేరుకొని న్యాయం చేస్తానని భరోసా ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీరో కంప్యూటర్ బిల్లుతో క్రిమి సంహారక మందులు విక్రయించకూడదన్నారు. వ్యాపార సముదాయంలో స్టాక్ వివరాలతో పాటు లావాదేవీలు అన్నింటిని వెల్లడించాలని శ్రీనివాసాస్ నాగలి నిర్వాహకులను ఆదేశించారు. తాత్కాలికంగా షాప్ ను మూసి వేయించారు. మండలంలో ఫర్టిలైజర్ షాపుల్లో ఇష్టానుసారంగా విక్రయాలు చేపడుతున్న నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల రైతులు అధికారులను కోరుతున్నారు.

## ఆరులైన నిరుపేదలకు
# కొత్త రేషన్ కార్డులు పంపిణీ



**కొడంగల్ ,జూలై 18 (జనంసాక్షి):** అర్హులైన నిరుపేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రత కార్డు పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శుక్రవారం కొడంగల్ పట్టణ కేంద్రంలో కాడ కార్యాలయంలో కొత్త రేషన్ కార్డ్స్ పంపిణీ పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సివిల్ సప్లై ఆఫీసర్ సుదర్శన్,తహాసిల్దార్ విజయకుమార్. గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ పిఎసిఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా ,రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## రేపు శ్రీ కట్ట మైసమ్మ బోనాల ఉత్సవాలు

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అలయ కమిటీ గౌరవ అధ్యక్షులు వర్త్య విఠల్ నాయక్



**తాండూరు జులై 18 (జనంసాక్షి):** పట్టణంలోని ఆదర్శనగర్ పాత కుంటలో వెలసిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం ఆషాడం బోనాలు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఉదయం 6గంటలకు అమ్మవారికి అభిషేకం, 8 గంట లకు భక్తులచే భోనాలు సమర్పన మద్యానం1-30 గం.లకు భక్తులకు అన్నదానం తదుపరి యధావిధిగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బోనాల కార్యక్రమంలోభక్తులు అధిక సంఖ్యలో పాల్గొ ని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. బోనాల ఉత్సవాలకు స్థానిక ఎమ్మెల్యే బుయని మనోహర్ రెడ్డి పలువురు ప్రముఖులు హాజరు అవుతు న్నట్లు తెలిపారు. మరోవైపు శ్రీ మాత కట్ట మైసమ్మ దేవాలయం ఆషాడ మాస బోనాలు సందర్భంగా శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి ని ఆలయ గౌరవ అధ్యక్షులు విట్టల్ నాయక్ జాతరకు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు జుంటుపల్లి సుధాకర్, వేణుగోపాల్, నవీన్ కంఠం, ప్రకాష్, అంజయ్య, రాములు, ఆలయ ప్రధాన అర్చకులు జంగం చంద్రకాంత్ స్వామి పాల్గొన్నారు.

## హనుమాన్ జి భక్తులకు లయన్స్ క్లబ్ ద్వారా వాటర్ ట్యాంక్



**తాండూరు జులై 18(జనంసాక్షి):** పట్టణ సమీపంలో ని (రసూల్ పూర్) హనుమాన్ జీ భక్తులకు లయన్స్ క్లబ్ సభ్యులు వాటర్ ట్యాంక్ అందజేశారు. శుక్రవారం తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప, సభ్యుల ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థంఆలయానికి లయన్స్ క్లబ్ తరుపున నీటి సమస్యను తీర్చారు ఈ సందర్బంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ రసూల్ పూర్ ఆలయాని భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, ఆలయంలో వారికి మంచినీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని దేవాలయ సభ్యులు కోరడం జరిగిందని తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ తరుపున దేవాయాలనికి వాటర్ ట్యాంక్ అందజేయడం జరిగిందని తెలిపారు. దీంతో దేవాలయానికి వచ్చే భక్తులకు మంచినీటి కష్టాలు తీరుతాయని అన్నారు. దేవాలయ భక్తుల కోసం తమ వంతు సహాకారం అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నటరాజ్, సీనయర్ సభ్యులు సల్లా దామోదర్, ఓంప్రకాష్ సోమాని, బసనప్ప, పసారం బస్వరాజ్, కట్కం వీరేందర్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలకు నీటి సరఫరా చేసే
# వాల్ గుంతలో ఇరుక్కున్న ఆటో



**మర్పల్లి జూలై 18 (జనంసాక్షి):** మర్పల్లి మండల కేంద్రంలోని చర్చి నుండి పైల్వాన్ కట్టకు వచ్చే దారిలో కాలనీలకు నీటిని సరఫరా చేసే వాల్లు ఉన్నా యి. ఆ ఉన్న మూడు గుంతలే ఎంతో ప్రమాదకరంగా ఉన్నా యి. ఆ గుంతలకు రక్షణ కవచం లేకపోవడంతో వాహనాలు ఆ గుంతలో పడి ప్రమాదాలకు గురైతున్నారు. శుక్రవారం రోడ్డుపై వెళ్తున్న ఓ ఆటో సడన్ గా నీటి కుంటలో పడి ఇరుక్కపోయింది. గమనించిన స్థాని కులు ఆటోను గుంతలో నుంచి తీసి పక్కన పెట్టారు. ఇలాంటి ప్రమా దాలు ఇదివరకు చాలా జరిగాయని, ఆ గుంతలు దగ్గరకు వచ్చేవరకు కనిపించకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతు న్నాయి. సంబ ంధిత అధికారులు పండించి ఆ గుంతలపై మాన్యువల్ ను పెట్టాలని స్థానికులు పేర్కొంటున్నారు.

## దిశ కమిటీ మీటింగ్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే




ఉప్పల్ జూలై 18 (జనంసాక్షి): మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మనూ చౌదరి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ మీటింగ్‌లో దిశ కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ సహచర ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం లోని నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని 100 పడకల ఆసుపత్రి , గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకి స్థలం మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసే వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని వేరే స్కూల్ పేర్లు పెడుతూ ప్రజలను పక్కదోవ పట్టిస్తున్న వారి పర్మిషన్ రద్దు చేయాలని అలాగే డబుల్ బెడ్ రూంలో లిఫ్ట్‌లు పనిచేయడం లేదు అని ప్రభుత్వ అధికారులను బెదిరిస్తున్న గారి మీద చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రుచుల వేడుకలు జరుపుకుంటున్న తాన్సెన్



ఖైరతాబాద్ , 17 జూలై (జనంసాక్షి) : నగరం లోని విశిష్టమైన నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ వంటకాల స్వర్గ ధామం అయిన తాన్సెన్, తమ అద్భుతమైన పాక శాస్త్ర వారసత్వం, కళాత్మకత యొక్క ప్రదర్శనతో తమ మొదటి వార్షికోత్సవాన్ని వేడుక జరుపుకుం టుందని ఓహ్రీస్ గ్రూప్ డైరెక్టర్ అమర్ ఓహ్రీ అన్నారు. శుక్రవారం తాన్సెన్ జనరల్ మేనేజర్ నీరజ్ రాయ్‌తో కలసి ఆయన మాట్లాడారు. ఈ చిరస్మ రణీయ మైలురా యిని వేడుక జరుపుకుంటూ, హైదరాబాద్‌లోని భోజన ప్రియులను రెండు అసా ధారణమైన గ్యాస్ట్రోనమిక్ ఉత్సవాలు, డిటేల్స్ ఆఫ్ అరేబి యా ఫుడ్ ఫెస్టివల్, రాయల్ కిచెన్ ఫెస్టివల్-లో పాల్గొనమని తాన్సెన్ ఆహ్వానిస్తునట్లు తెలిపారు. ప్రతి ఒక్కటి విభిన్న సంస్కృతులు, కాలం యొక్క గొప్ప రుచుల కూడలి ద్వారా చేసే ఆకర్షణీయమైన ప్రయాణం అన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



శామీర్ పేట్ (జనంసాక్షి): శామీర్ పేట్ మండలం మజీద్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ కె వెంకటస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి వారి ఇంటికి వెళ్లి వెంకటస్వామి పార్దివా దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ నాయకులు వంగా వెంకట్ రెడ్డి, మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## జాజాల రాజేష్ తండ్రి మృతిపై మైనంపల్లి పరామర్శ



అల్వాల్, జూలై 18 (జనంసాక్షి): మా తెలంగాణ టీవీ మేనేజింగ్ డైరెక్టర్ జాజాల రాజేష్ తండ్రి సత్యనారాయన అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. మృతుని ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ.. "జాజాల కుటుంబానికి జరిగిన ఈ విషాదం తీరనిది. కుటుంబ సభ్యులకు ధైర్యం, ఆత్మబలం కలగాలి" అన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లితోపాటు పలువురు కాంగ్రెస్ నేతలు, ఆయన అనుచరులు కూడా రాజేష్ కుటుంబానికి మద్దతుగా ఉన్నారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# గ్రామాలలో నాయకులు స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ యాచారం మండలం అధ్యక్షులు మస్కు నరసింహ




యాచారం, జూలై 18 (జనంసాక్షి): గ్రామాలలో నాయకులు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ అన్నారు. ఈ సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశములో ఆయన మాట్లాడుతూ త్వరలో జరుగబోయే స్థానిక ఎన్నికలకు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల సమరానికి సిద్ధంగా ఉండాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు అనగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణము , 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ , గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల లోపు పేదవారికి ఉచిత కరెంట్ , రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యము , రైతులకు 2 లక్షల రుణమాఫీ , రైతులకు 9 వేల కోట్లతో రైతుభరోసా , భూమి లేని వారికి సంవత్సరానికి 12000 రూపాయలు, సన్న వడ్లకు క్వింటాల్‌కి 500 రూపాయల బోనస్ , అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు , అర్హులైన వారికీ తెల్ల రేషన్ కార్డులు , మరియు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యము పంపిణి , సీఎం రిలీఫ్ ఫండ్ షాదీ ముబారక్ కల్యాణలక్ష్మి ఎస్సి వర్గీరణ బి. సి లకు 42 శాతము రిజర్వేషన్ నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ద్వారా 60 వేల ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ , త్వరలో నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు రాజీ యువ వికాసం ద్వారా సబ్సిడీ లోన్స్ , రైతులకు రెవెన్యూ పరమైన ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల భూ సమస్యలు తొలిగిపోయేలా భూ భారతీ చట్టం తదితర సంక్షేమ పథకాలను ప్రతి గ్రామములో ప్రతి గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించి చెప్పాలనీ అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి అభ్యర్థిగా ఎవరిని ప్రకటించిన అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ లిక్కి పాండు రంగారెడ్డి, తిరుమలేష్ , మస్కు కుమార్ పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్స్ ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోండి

- కల్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, జూలై 18 (జనంసాక్షి): హయత్ నగర్ డివిజన్ లోని రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్ లో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో గల అలీ యావర్ జంగ్ జాతీయ భాషణ, వినికిడి సాధన, దివ్యాంగుల సంస్థ (దివ్యాంగజన్), కృత్రిమ అవయవాల తయారీ సంస్థ (ఏఎల్ఐఎంసిఒ) వారు సంయుక్తంగా, ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి స్థానిక కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి, దివ్యాంగజన్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి లు హాజరై, వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న దివ్యాంగజన్, ఏఎల్ఐఎంసిఒ సమస్త సిబ్బందికి కృతజ్ఞతలు వారు తెలియజేశారు. దివ్యాంగజన్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మా సంస్థ వివిధ రకాల అంగ వైకల్యం ఉన్న వారికి మేము ఉచితంగా పరీక్షలు చేసి పరికరాలను అందజేస్తామని వారు తెలియజేశారు. ఈ వైద్య శిబిరానికి దాదాపు 117 మంది వరకు సీనియర్ సిటిజన్స్ వినికిడి లోపం, కీళ్ల, నడుము, మేడ నొప్పులకు పరీక్షలు నిర్వహించి, వీరికి అవసరమైన వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, మెడ, నడుము బెల్టు లను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం లో వైద్య సిబ్బంది సునీత, కేరోలిన్, కీర్తి, లాల్ సా మేరి, అరవింద్, సీనియర్ సిటిజన్స్ పాటి యాదిరెడ్డి, హరినాథ్ బాబు, నరసయ్య, రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ సిటిజన్ సభ్యులు, వివిధ కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలను పసికట్టండి

- సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ



హయత్ నగర్, జులై 18 (జనంసాక్షి): హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యం లో "సైబర్ క్రైమ్" పై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఇందిర అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని వారు సూచిం చారు. ప్రస్తుతం ఏ విధంగా వివిధ రకాల యాప్ లు, లింక్ లతో సైబర్ మోసాలు, డిజిటల్ మోసాలు జరుగుతున్నాయో వివరించి వాటి బారిన పడకుండా ఉండాలని వారు తెలియజేశారు. వాటి బారిన పడినటువంటి వాళ్ళు సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 కు సమాచారం ఇవ్వడం ద్వారా రక్షణ పొందవచ్చునని వారు తెలిపారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి కొన్ని సైబర్ మోసాలను విద్యార్థు లకు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఇ యాదగిరి రెడ్డి, డాక్టర్ ఎస్ శారదాదేవి, ఎన్సిసి ఆఫీసర్ ఏ.యాదయ్య అధ్యాపకులు డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ అవేస్ మొహిద్దిన్, డాక్టర్ పి. రమాదేవి, డాక్టర్ శ్రీపతి నాయుడు, డాక్టర్ నాగరాజు, డి.రమాదేవి, మల్లేష్, నరసింహ, డాక్టర్ వెంకటేశ్వర్లు, బాల, షేక్ మహబూబ్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అనిత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల పోతురాజుతో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి



తాండూరు జూలై 18(జనంసాక్షి): బోనాల సందర్భంగా తాండూర్ పట్టణంలో బాల పోతురాజుతో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి ఆట విడుపుగా కాసేపు ఆడుకున్నారు. పట్టణానికి చెందిన సందీప్ సాగరే కుమారుడు హర్ష సాగరే పోతురాజు వేషధారణతో వెళుతూ క్యాంపు కార్యాలయంలో ఉన్న మహేందర్ రెడ్డి ఇంటికి చేరుకొని విన్యాసాలు చేశారు. దీంతో ముగ్ధుడైన మహేందర్ రెడ్డి హర్ష సాగరేను ఎత్తుకున్నారు. ముచ్చటగా ఉండడంతో ఫోటోలకు ఫోజులిచ్చారు. నాయకులు కరణం పురుషోత్తం రావు రవీందర్ బాలునితో కాసేపు ఆడుకున్నారు.

# వర్షాలు, వరదలతో అప్రమతంగా ఉండండి

**హైదరాబాద్ జూలై 18 (జనంసాక్షి):** వచ్చే రెండు మాసాలు వర్షాలు, వరదలు వచ్చే కాలం ఎవ్వరికి వాళ్ళు తీసుకునే తగు జాగ్రత్తలే ప్రాణనష్టాన్ని, ఆస్తి నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుంది. ఎమరుపాటుతో ఉంటే జీవితాలను అతలాకుతలం చేస్తాయి, మీరు తీసుకునే నివారణ చర్యలే మిమ్మల్ని, మీరు కాపాడుకునే అవకాశం ఉంటుంది. అనుకోని విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు అందుబాటులో ఉన్నవారికి, ప్రభుత్వానికి అత్యవసర కమ్యూనికేషన్ కోసం మీ మొబైల్ ఫోన్‌లను ఛార్జ్ చేసి ఫుల్ చేసి ఉంచుకోండి. ఎప్పటికప్పుడు వాతావరణ అప్‌డేట్స్ కోసం రేడియో వినండి, టీవీ చూడండి, వార్తాపత్రికలను చదవండి, అధికారిక వాతావరణ బులెటిన్స్ చూడండి. కొన్ని రోజుల వరకు సరిపడేలా తగినన్ని ఆహారపదార్థాలను, నిత్యావసర సరుకులు, నీటిని నిల్వ చేసుకొని, అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోండి. విలువైన పత్రాలు, సర్టిఫికేట్లు, విలువైన వస్తువులను వాటర్ ప్రూఫ్ బ్యాగ్‌లలో భద్రపరచండి, వర్షాలు,వరదలు ఉన్నా , తగ్గినా కొద్ది రోజుల పాటు వేడిచేసిననీటిని మాత్రమే తాగండి, సమీపంలోని కాలువలు, చెరువులు, డ్రైనేజీ ఛానల్స్ లాంటి వరద వచ్చే అవకాశం ఉన్న ప్రాంతాల గురించి తెలుసుకోండి, మీకు దగ్గరలో ఏదైనా బహిరంగ కాలువలు లేదా మ్యాన్‌హోల్‌ల వద్ద స్పష్టంగా కనిపించేలా ఎరుపు జెండాలు లేదా బారికేడ్లు లేదా మరే ఇతర ఏవైనా సంకేతాలు ఉంచండి , తప్పని పరిస్థితులలో వర్షంలో బయటకు వెళాల్సి వస్తే ఒక కర్రను తీసుకుని, నీటి లోతు చూసిన తర్వాతే అక్కడ అడుగులు వేస్తూ వెళ్ళండి. వర్షం నీరు నిలువ ఉంటే దోమలు, ఇతర క్రిమికీటకాలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుంది, మీ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ, క్రిమిసంహారకాలను



ఉపయోగించండి. వర్షాలు ఎక్కువపడి వరదనీరు ఇంట్లో నీరు చేరితే మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేయండి, విద్యుత్ ఉపకరణాలను అన్‌ప్లగ్ చేయండి, గ్యాస్ కనెక్షన్‌ను ఆఫ్ చేయండి. పశువులు, పెంపుడు జంతువులను షెడ్‌లో ఉంచండి, వాటిని తాళ్లతో కట్టేయకండి, మీకు పై అంతస్తు ఉంటే విలువైన వస్తువులను పైఅంతస్తుకు తరలించండి, మీ ప్రాంతంలోని హెల్ప్ లైన్ నెంబర్లను ఫోన్‌లో సేవ్ చేసుకోండి. అది మీకు అవసరం లేకున్నా, అవసరమైన వాళ్లకు ఉపయోగపడవచ్చు, కాలనీలో ఉండేవాళ్ళు కాలనీ ప్రజలు అందరూ కలసి వాట్స్ అప్ గ్రూప్ ఏర్పా టు చేసుకొని ఒకరికి ఒకరు ఆసరా అవ్వండి. అత్యవసర సమయంలో సంప్రదించడానికి మీకు దగ్గరలో ఉన్న ఆసుపత్రి నంబర్లను, అగ్నిమాపక అధికారుల నంబర్లు, స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్లు రాసుకొని జాగ్రత్త పరచుకోండి, మీ ఇల్లు లేదా అపార్ట్మెంట్ గ్రామ పంచాయితీకి, మున్సిపాలిటీ, జి.ఎహ్, ఎం. సి పరిధిలో ఉంటే వాళ్ళ నంబర్లు సిద్ధం చేసుకొని ఉంచుకోండి. చెత్తను ఎక్కువగా ఉంచకండి. ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచుకోండి. వరద ముప్పు ఉన్న ప్రాంతాలలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఎమర్జెన్సీ కిట్‌ను సిద్ధపరచుకోండి. వర్షాలు తగ్గిన తర్వాత మలేరియా వంటి వ్యాధుల నుంచి రక్షించుకోవడానికి తప్పనిసరిగా దోమతెరలను ఉపయోగించండి, వర్షాలతో వాహన ప్రయాణాలు చేసేవాళ్ళు, జాగ్రత్తగా పరిమితి వేగంతో నిదానంగా వాహనాలను నడిపించండి, ఎక్కువగా వర్ష నీరు నిలువ ఉన్న రోడ్ల పైన వాహనాలు నడుపకండి, వరదనీరు ఉధృతంగా ప్రవహించే ప్రాంతాలలో ఎట్టిపరిస్థితులలో ప్రయాణం కొనసాగించకండి. రోడ్ల పైన నడిచేవాళ్ళు పక్కన ఉండే కరెంటు స్తంభాలను తాకుండా నడవండి,కరెంటు ఎక్కడైనా తెగిపడ్డట్టు కనిపిస్తే దూరంగా ఉండండి, ఆ ప్రాంతం నుంచి వెళ్ళకండి, చెట్ల కింద, పురాతన భవనాల క్రింద నిలబడకండి. పిడుగులు పడే సమయంలో అందరూ జాగ్రత్తగా ఉండండి. పిడుగులు పడే సమయంలో పసిపిల్లలకు అత్యంత భద్రతా కలిపించండి. నదులలో, సముద్రంలో వేటకు వెళ్ళేవాళ్ళు వరదలు తగ్గేవరకూ వెళ్లకుండా ఉండాలి, ఇతరులు సముద్రంలోపలికి వెళ్లకుండా నిరోదించేలా చర్యలు తీసుకోవాలి. అంతకుముందే వేటకు వెళ్ళినవాళ్ళు త్వరితగంతా ఒడ్డుకు చేరుకోవాలి, వర్షాలు, వరదలు పడే సమయంలో గాలి అత్యంత వాయు వేగంతో వేస్తుంది, వాహనాలతో వెళ్లే ప్రయాణికులు రోడ్ పక్కన విధిగా నిలిపివేయాలి, పార్కింగ్ లైట్స్ వెలిగించి ఉంచాలి. విపరీతంగా వర్షాలు పడే సమయంలో రైతులు పొలం పనులు చేయకుండా ఉండాలి, గొర్రెలు, మేకలు, బర్రెలు ఇతర జంతువులను మేపేవాళ్లు ఎత్తైన ప్రదేశంలో ఉండేలా చూసుకోవాలి, స్కూల్, కాలేజీ లకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు కచ్చితంగా గొడుగు, రెయిన్ కోట్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలి, సాఫ్ట్వేర్ ఉద్యోగాలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగస్తులు ద్విచక్ర వాహనాలను ఉపయోగించకుండా, క్యాబ్స్, మెట్రో, బస్సు సౌకర్యాలను వినియోగించుకోవాలి, వర్షాలు, వరదలు, ఇతర వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలకు అత్యంత ఉపయోగపడే పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది, ఫైర్ డిపార్ట్మెంట్, వైద్య సిబ్బంది, జి.ఎహ్.ఎం.సి., మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజలకు తగిన సూచనలు చేస్తూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చేయాలి. వాళ్లకు ధైర్యాన్ని అందించాలి, ప్రభుత్వం లోతట్టు ప్రాంతాలకు గుర్తించి, అక్కడి ప్రాంత ప్రజలను సురక్షితంగా పునరావాసకేంద్రాలకు తరలించాలి, వరద నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గ్రహించి అక్కడ నీరు నిలువకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలి, అత్యవసర పరిస్థితి ఏర్పడితే నివారించడానికి హెలిక్యాప్టర్లను, బోట్లను, అంబులెన్సు వాహనాలను సిద్ధంగా ఉంచాలి, వర్షాల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపడడం వలన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటుంది, అగ్నిప్రమాదాలు నిర్వహించడానికి అగ్నిమాపక సిబ్బందిని అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి, పిడుగుపాటుకూడా మంటలు చెలరేగే అవకాశం ఉంటుంది. ఎప్పటికప్పుడు వాతారణపరిస్థితులను, జాగ్రత్తలను, సహాయకచర్యలు గురించి ప్రజలకు చేరవేసేవిధంగా అన్నిరకాల ప్రసారసాధనలను వినియోగించుకోవాలి. ముంపు ప్రాంతాలలో ప్రజలు చిక్కుకుంటే వారికి ఆహారం, నీరు, నిత్యావసర వస్తువులు అందించేలా ప్రభుత్వం సిద్ధం చేసుకోవాలి, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజల ఆరోగ్యానికి కావలసిన ఔషదాలు, ఇతర సామాగ్రిని సిద్ధం చేసుకోవాలి, ప్రతి ఆసుపత్రిలో సిబ్బంది కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ సూచనలు ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకొని అప్రమతంగా ఉన్నప్పుడే భద్రంగా ఉంటారు.

**డాక్టర్ వై సంజీవ కుమార్,**
**ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్,**
**స్కై ఫౌండేషన్,**
**9393613555, 9493613555.**



# అలియాబాద్ మున్సిపాలిటీలో రోడ్డు ప్రక్కన జోరుగా అక్రమ నిర్మాణాలు

**శామీర్ పేట్ (జనంసాక్షి):** అలియాబాద్ మున్సిపాలిటీలో ఇష్టాను సారంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న మున్సిపల్ అధికారులకు మాత్రం కనిపించడం లేదు అప్పట్లో ఉన్న సెక్రెటరీ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదు ఇప్పుడు వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఈ అక్రమ నిర్మాణాలపై ఆలోచన ఉన్నట్టు లేదు. కనీసం సెట్ బ్యాక్ లేకుండా రోడ్లపై చెట్లను తొలగిస్తూ నిర్మిస్తున్న నిర్మాణాలు చేపడు తున్న చర్యలు తీసుకోవలసిన బాధ్యత అధికారు లపై లేదా కానీ నిబంధన ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిన అధికారులు తమకేమీ తెలియదు అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఇలా వ్యవహరించడం వెనక అంతర్యమేమిటి అను మతులు లేకుండా అక్రమంగా నిర్మాణం చేపడు తున్న సెట్ బ్యాక్ లేకుండా రోడ్లపై కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న అధికారుల దృష్టికి ఎందుకు రావడం లేదు ఒకవేళ వచ్చిన పట్టించు కోవట్లేదు అంటే ప్రోత్సహిస్తున్నట్టే అని ప్రజలు అనుకుంటున్నారు. సామాన్య ప్రజలు మాత్రం ఉండడానికి ఇల్లు లేక ఒక చిన్నపాటి రూము వేసుకుందామంటే ఇంటి మ్యాప్ కావాలి, ఇల్లు కట్టేందుకు పర్మిషన్ కావాలి అంటూ ఆఫీసులో చుట్టూ తిప్పుకుంటారు. అదే కొంతమంది పెద్ద మనుషులుగా చలామణి అవుతూ వారు చేస్తున్న అక్రమ నిర్మాణాలకు మాత్రం



ఎందుకు అను మతులు తీసుకోవాలి అని అధికారులు చెప్పరు. సామాన్యులకు ఒక న్యాయం బడా బాబులకు ఒక న్యాయమా? అంటూ ప్రజలు మాట్లాడు.. కుంటున్నారు. ఇకనైనా ఈ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడవలసిందే.

# మోత్కూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

- గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు

**దోమ జులై 18 (జనంసాక్షి):** పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా జరి గాయి. అమ్మవారికి



మొక్కి ప్రజలను ఎల్లవేళలా సుఖ సంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. వర్షాకాలంలో వర్షాలు బాగా కురిసి పంటలు సంసిద్ధంగా పండాలని బోనాల కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలి - అమరులకు ఘన నివాళి



**అల్వాల్, జూలై 18 (జనంసాక్షి):** తెలుగు రాష్ట్రాలకు చెందిన విప్లవకారులపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం అల్వాల్ సర్కిల్ పరిధిలోని సుభాష్ నగర్ స్తూపం వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో అమరులైన 19 మంది వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, పాల్గొన్న విప్లవకారులు మౌన ప్రదర్శన నిర్వహించి నివాళులు అర్పించారు. సమస్యల పరిష్కారానికి శాంతియుత మార్గాలే ఉపయోగపడతాయి. వెంటనే కాల్పుల విరమణ ప్రకటించి చర్చల బాట పట్టాలి," అని వారు కోరారు. విప్లవకారుల తల్లులు, కుటుంబ సభ్యులు, సహచరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో మేధావులు ముందుకు వచ్చి సమస్య పరిష్కారానికి జోక్యం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి శాంత నేతృత్వం వహించగా, పలువురు సామాజిక సంఘాల ప్రతినిధులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

# నా ప్రతి అడుగు అభివృద్ధి కోసమే

- సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా
- కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**హయత్ నగర్, జులై 18 (జనంసాక్షి):** అభివృద్ధే లక్ష్యంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధి లోని విజయశ్రీ కాలనీ లో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీలోని గల్లీ గల్లీ తిరుగుతూ, స్థానిక ప్రజల తో ప్రత్యక్షంగా పాదయాత్ర చేస్తూ వారు ఎదుర్కొంటున్న నిత్యజీవన సమస్యలపై విన్నవింపులు స్వీకరించి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. త్వరలో నే కాలనీ కమిటీ హాల్ మీద యోగ షెడ్ వేయడం జరుగుతుందని ప్రాధాన్యత తో చేపట్టాల్సిన సి సి రోడ్ల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, చెట్ల కొమ్మలను ట్రిమ్మింగ్, కాలనీలో రోడ్డుకు ఎన్‌క్రోచ్ అయిన రాంపులు తొలగింపు తదితర అంశాలపై సంబంధిత అధికారు లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తానని వారికి తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘం ఒక మంచి ఆలోచన తో కాలనీలో ఖాళీగా ఉన్న స్థలాలలో చెత్త వెయ్యకుండా బ్యానర్ ఆకర్షణీయంగా ఉందని డివిజన్ లో మిగతా కాలనీ వాళ్లు ఆదర్శంగా తీసుకొని ఇటువంటి బ్యానర్లు కట్టి చెత్త నిర్మూలనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. నా ప్రతి అడుగు



అభివృద్ధి కోసమే సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి , రాజేష్, జంగయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మోచారి, సతీష్, లింగస్వామి యాదవ్, యాది రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, విష్ణుమూర్తి, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజు, ఐలయ్య, బాలకోటి, పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం నిర్మాణానికి రెండు లక్షల విరాళం



**చేవెళ్ల, జూలై 18 (జనంసాక్షి):** హనుమాన్ దేవాలయం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దేవరంపల్లి గ్రామం మాజీ సర్పంచ్ నరహరిరెడ్డి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం నిర్మాణానికి మండల పరిధిలోని ఎన్కెపల్లి మాజీ ఎంపీటీసీ వనం మాధవి లక్ష్మికాంత్రెడ్డి దంపతులు గ్రామానికి వెళ్లి దేవాలయం నిర్వహకులకు రూ.2 లక్షలు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...హనుమాన్ దేవాలయం అభివృద్ధికి విరాళం అందించడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. మరింత మంది దాతలు ముం దుకు వచ్చి దేవాలయం నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి, మల్లేష్, రవీందర్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, మల్లా రెడ్డి, రఘుపతి రెడ్డి, నరేందర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, అనంత్ రెడ్డి, బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత సంపత్ ను పరామర్శించిన మహేందర్ రెడ్డి



**తాండూరు జులై 18(జనంసాక్షి):** ప్రమాదవశాత్తు గాయపడిన డాక్టర్ సంపత్ సతీమణి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సునీత సంపత్ ను తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పరామర్శించారు.శుక్రవారం ఆసుపత్రికి మహేందర్ రెడ్డి చెరుకొని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ఆరా తీశారు.సునీత త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

**కరణం సంధ్యాకు పలకరింపు**

ఇదిలా ఉండగా డిహైడ్రేషన్కు గురై తాండూర్‌లోని బాలాజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ నేత యలాల్ మాజీ ఎంపీపీ రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు సతీమణి కరణం సంధ్యని మహేందర్ రెడ్డి పలకరించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మంచి వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు. కరణం సంధ్య త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, సీనియర్ నాయకులు గడ్డలి రవీందర్,అబ్దుల్ ఖవి,మాజీ ఎంపీటీసీ యాలేటి శ్రీనివాస్,భగవాన్,లేబర్ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు పునీత్ కుమార్,అగ్గనూరు సంకేత్,శివానంద్ మడపతి, ఆనంద్ గౌడ్, కాంతు, ఆదాం ఖాన్, ఆయనతో ఉన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహాల్లోకి వర్షం నీరు



**చేవెళ్ళ, జూలై 18 (జనంసాక్షి):** చేవెళ్లలోని ఎస్సీ బాలుర వసతి గృహం (హాస్టల్) నీట మునిగింది. శుక్రవారం కురిసిన వర్షానికి నీరు నిండడంతో విద్యార్థులు నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డుగా ఎత్తుగా ఉండడంతో బయటనీరు కూడ హాస్టల్లోకి చేరి మోకాలి లోతుగ నీరు నిండింది. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని విద్యార్థులు, సిబ్బంది తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల కోరారు.

# 'వైశాలి అగర్వాల్'లో రాఖీ, శ్రావణ మాసం కలెక్షన్

- ఈ స్టోర్‌ను ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి సందర్శన
- ఫ్యాషన్ ప్రియులకు ఇక పండగే

**హైదరాబాద్, జూలై 18 (జనంసాక్షి):** సంప్రదాయం, ఆధునికతకు అద్దం పడుతూ 'వైశాలి అగర్వాల్' సరికొత్త కలెక్షన్ కు శ్రీకారం చుట్టింది. రాబోయే రాఖీ పండుగ, శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్‌లోని వైశాలి అగర్వాల్‌లో ఉన్న రాఖీ, శ్రావణ మాసం కలెక్షన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఈ స్టోర్ ను ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి సందర్శించారు. ఈ కలెక్షన్‌లో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. ఆమె వెంట కాస్ట్యూమ్ డిజైనర్, ఫ్యాషన్ మార్కెటియర్ భక్తి రెడ్డి, వైశాలి అగర్వాల్, కాళీ వ్యవస్థాపకురాలు వైశాలి అగర్వాల్ ఉన్నారు. ఈ సందర్భంగా నందిని రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. 'నేను కాస్త మంచి బట్టలు వేసుకుంటున్నాన ంటే, అది వైశాలి వల్లే. నన్ను తిట్టి మరీ వేసుకునేటట్టు చేస్తోంది. ఇప్పుడు వేసుకున్న చొక్కా కూడా వైశాలిలోనిదే. సాధారణంగా ఏదో ప్యాంట్, కాటన్ షర్ట్ వేసుకొని తిరుగుతాను. పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు మంచి డ్రెస్ వేసుకోమని చెప్తూ ఉంటుంది. ఇరవై సంవత్సరాలుగా మా మధ్య స్నేహం ఉంది. నాకు బట్టలు కావాలంటే ఇక్కడకే వస్తాను. బట్టలు చాలా బాగుంటాయి.



సిటీలో ప్రీమియర్ డిజైనర్ ఆమె. అబ్రఖ్ కలెక్షన్ చాలా బాగున్నాయి. ఆమె డిజైన్ చేసిన దుస్తులు వేసుకుంటే చాలా కంఫర్ట్‌గా ఫీలవుతాను. నేను నేచరల్ ఫ్యాబ్రిక్స్‌నే ఇష్టపడతాను. అందుకే 99 శాతం కాటనే ధరిస్తాను. ముంబయి, చెన్నైలో కూడా ఈ స్టోర్స్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను' అని తెలిపారు. రాబోయే ప్రాజెక్టుల గురించి విలేకరులు అడగగా 'సమంతతో ఒక చిత్రం ఉందని, ఒకటిన్నర నెలలో సెట్స్ పైకి వెళ్లనుందని చెప్పారు.

### ఈనెల 23న విద్యాసంస్థల(పాఠశాలలు, కళాశాలల)

# బంద్‌ను విజయవంతం చేయండి

- వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుకు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు.
- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంద్ గోడ పత్రిక విడుదల

**కాప్రా, జులై 18 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, డిమాండ్ చేశారు. ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ కు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, బంద్ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటుందని, ఈ రాష్ట్ర వ్యాపిత బంద్‌కు సంబంధించిన గోడ పత్రికను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్‌లి లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని వారు ఆరోపించారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు




తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయా లని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని డిమాం డ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ బంద్ కు ఏఐవైఎఫ్ నేత లు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొంటారని, అదే విధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, విద్యావేత్తలు సహకరించి, పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాల క్రిష్ణ, సల్మాన్ బేగ్ పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ

**మల్కాజిగిరి,జూలై 18 (జనంసాక్షి):** ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత ను చేకూర్చేవి ఆలయాలేనని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు, ఆలయ అభివృద్ధి సభ్యు లు అన్నారు.శుక్రవారం రోజు ఆనంద్ బాగ్



లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పత్రిక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్క రణ అనంతరంబ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషలను వివరించారు.స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు శ్రావణ శుద్ధ దశమి గురువారం నుంచి శ్రావణ శుద్ధ పౌర్ణమి వరకు 05 ఆగస్టు 2025 నుండి 09 వరకు ఐదు రోజుల పాటు వార్షిక బ్రహ్మోత్స వాలు జరు గుతాయని ఆలయం కార్యనిర్వాహణాధికారి ఎబి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహి స్తున్నట్టు సభ్యులు తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించెందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నా మని వారు అన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ, ఆలయంలో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్ర మాలు జరు గుతున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు ముడు ంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, చార్యులు, ఆలయ క్లార్క్ సంద్ర సుధాకర్ , ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్ , పి గణేష్ ఎం హేమంత్ కుమార్ జి శ్రీధర్, వి రవీందర్ రెడ్డి,వి అగోండ,అనిత, పద్మా వతి, రత్నాకర్ రావు, ఆలయ మాజీ ధర్మకర్త ఎమ్ రవీందర్, పాల్గొన్నారు.

## ప్రధాన ఉపాధ్యాయురాలుకు సన్మానం



**జిల్లేడ్ చౌదరిగుడా జులై 19(జనంసాక్షి):** మండల కేంద్రంలో ఉన్న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రదనో ఉపాధ్యాయురాలు సునీతకు అప్రోజ్ శాలువతో సన్మానించారు.తాను పాఠశాలో విద్యార్థుల సంఖ్య పెంచారు. బడిబాటలో ప్రతి ఇంటికి తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి బడియుడుపిల్లలని బడిలో చేర్చాలని కోరారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి వారి తల్లి తండ్రులకు బైర్గత ప్రేరణ ఇస్తుంటారు. ఇందుకుగాను ప్రదనో ఉపద్యాయురాలు పనితనం మెచ్చి చౌదరిగుడా స్థానికుడు అప్రోజ్ శాలువతో సన్మానించారు.అదేవిదంగా ప్రథమిక పాఠశా ల ప్రదనోఉపద్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులను బాగా తీస్కొచం సంఖ్య పెరిగింది. కానీ వారికి బోధించటందుకు ఉపాధ్యాయులు లేరని పేర్కొన్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు వేరే పాఠశాలకు పంపడంతో విద్యార్థులకు బోధించే వారులేక నష్టపోతున్నారు. వారిని వెంబడే పిలుపించాలని కోరారు.